




# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 27 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# చినుకు పడితే చిత్తడే...!!

## అధ్వానంగా మారిన రోడ్లు

2లో

### అధికారుల పర్యవేక్షణ కరువు

### పారిశుద్ధ్య లోపంతో గ్రామాల్లో విష జ్వరాలు



తెలంగాణను వానలు వీడటం లేదు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా గత వారం రోజుల నుంచి వర్షం కురుస్తూనే ఉంది. రోజులో ఓ రెండు గంటలు రెస్ట్ ఇచ్చినా ఆ తర్వాత వరుణుడు రెచ్చిపోతున్నాడు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారుతున్నాయి. ప్రాజెక్టులు, జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. గత మూడు రోజుల్లో కలుస్తున్న భారీ వర్షాలకు మహదేవ్పూర్ మండలంలోని అన్ని గ్రామాలు పరిశుద్ధంతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# నిర్ణీత గడువులోని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో చేయాలి
- సర్దార్ పటేల్ స్టేడియం లోని నూతన క్రీడా కోర్టు లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి
- ఖమ్మం నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం జులై 26(క్రైమ్ మిర్రర్) :** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

మిగతా 2లో

# అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ నెంబర్ మా పార్టీ నాయకుల నెంబర్లు సైతం ట్యాపింగ్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

- ఉదయం రెండు గంటలు తప్ప ప్రజలకు అందుబాటులో ఉండని కూకట్ పల్లి ఎమ్మెల్యే
- ఇప్పటికీ అధికారులను బెదిరించి నెపం వాళ్ల మీద వేయాలని చూస్తాడు
- ఎన్నికల ముందు 90% అభివృద్ధి చేశాను అని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు పనులే కావటం లేదంటూ డ్రామాలాడుతున్నాడు
- హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆ భూముల పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టింది.
- పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది
- ఎమ్మెల్యే కనుసన్నల్లోనే చెరువులు, కుంటలు ఆక్రమించి అమ్ముకొని ఆయన అనుచరులు సొమ్ము చేసుకున్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసింది
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

7లో



# చినుకు పడితే చిత్తడే'..!!



**క్రైమ్ మిర్రర్ మహదేవ్ పూర్ ప్రతినిధి:** ఎడతెరిపి లేకుండా నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అంతర్గత రోడ్లు గుంతల మయంగా మారాయి. నడిచేందుకు వీలు లేకుండా బురదమయంగా తయారు కావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను పడుతున్నారు. పాదచారులకు కనీసం నడిచేందుకు కూడా వీలులేకుండా ఉంది. గుంతలలో చేరిన నీటిలో దోమలు, ఈగలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, జ్వరాలు కూడా వ్యాప్తి చెందే అవకాశం ఉండడంతో మండలంలోని పలు గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ కరువు..**

అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు, వాస్తవంగా వర్షాకాలానికి రెండు నెలలు ముందుగానే చెరువుల్లో వరద నీటిని నిల్వ చేసుకునేలా ప్లాన్ చేయాలి. ఎఫ్‌టీఎల్ (పూర్తి స్థాయి నీటి మట్టం) కంటే తక్కువ నీటి నిల్వ ఉండేలా చూసుకోవాలి. కుండపోత వర్షాలు కురిసిన చెరువు అలుగులు మత్తడి పోయకుండా చర్యలు చేపట్టాలి. కానీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంతో చెరువులన్నీ నిండకుండలా మారాయి.

**పారిశుద్ధ్య లోపంతో గ్రామాల్లో విష జ్వరాలు..**

వర్షాలు భారీగా కురుస్తూ ఉండటంతో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాల్సిన అధికారులు కనుమరుగైపోయారు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ సమస్య కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతే తప్ప గ్రామాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో గ్రామంలో ఇలాంటి సమస్యలు తలెత్తిన ప్రతిసారి గ్రామ సర్పంచులు తమ సొంత డబ్బుతో పరిశుద్ధ పనులు చేపించేవారు కానీ ప్రస్తుతం సర్పంచ్లు లేక పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షానికి పాడైపోయిన రోడ్ల పైన మొరం మట్టి పోయించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

# మేరా భారత్ మహాన్ భారత్ జవాన్ కు సలాం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఐబీఎస్ హైదరాబాద్‌కు చెందిన అధికారిక క్రీడల మరియు ఫిట్‌నెస్ క్లబ్ అయిన టీమ్ వి ఏ పి ఎస్ జాతీయభక్తితో కూడిన గొప్ప ఉత్సాహంతో 2025, జూలై 26వ తేదీన ఉదయం కార్గిల్ విజయం దినోత్సవాన్ని ఘనంగా జరిపింది. ఈ కార్యక్రమం ఉదయం 7:00 గంటలకు ప్రారంభమైంది. ఐబీఎస్ హైదరాబాద్, ఇస్ఫయి క్యాంపస్ అంతటా నిర్వహించిన పరిగెత్తే కార్యక్రమం ద్వారా కార్గిల్ యుద్ధ సమయంలో భారత జవాన్లు చూపిన ధైర్యం, సహనశక్తి, మరియు సంకల్పానికి నివాళు లు అర్పించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నాం %-% రిటైర్డ్ ఆర్మీ వెటరన్ కల్నల్ ఉ. వెంకటేశ్వరరావు ఆయన కార్గిల్ యుద్ధ సమయంలో భారత సాయుధ దళాల వీరత్వాన్ని గురించి తెలిపిన స్ఫూర్తిదాయకమైన అనుభవాలు ప్రతి ఒక్కరి హృదయాన్ని స్పృశించాయి. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు అయిన ప్రొఫెసర్ శైలేందర్ సింగ్ బిష్ట్, ప్రొఫెసర్ శ్వేతా సింగ్, మరియు విద్యార్థి కార్యకలాపాల




సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపార్తి సాన్నిధ్యం. అచంచలమైన సహకారం ప్రోత్సాహం వల్లే ఈ కార్యక్రమ విజయవంతమైంది. మనందరం ఎప్పుడూ గుర్తుంచుకోవలసిన మాట: "మీరు ఇంటికి వెళ్లిన తర్వాత, మమ్మల్ని గురించి చెబుతూ చెప్పండి మీ రేపటి కోసం, మేము మా ఈరోజును అర్పించాము.

# వేములపల్లి పీఏసీఎస్,తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** పీఏసీఎస్ కేంద్రాలకు కేటాయించిన యూరియా విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని మార్కె ఫెడ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ లు అన్నారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రములోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కేంద్రాన్ని తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ లు వేర్వేరుగా ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్, ఎరువుల రిజిస్టర్, ఈ-పాస్ మిషన్ మరియు ఇతర వివరాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీఏసీఎస్ కేంద్రాలకు కేటాయించిన ప్రతి యూరియా బస్తాను రైతుకి అందించాలి కానీ ప్రైవేటు వ్యాపారులకు సరఫరా చేయరాదన్నారు. జిల్లాల్లో సీజన్ కు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులు సైతం మోతాదుకు మించి యురియాని వినియోగించవద్దని వారు సూచించారు. సీజన్ ప్రారంభం నుంచి సీజన్ అయ్యేంతవరకు విక్రయించిన ఎరువులను రికార్డుల్లో పొందుపరచాలని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని




తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే సమస్యలు పరిష్కరించాలన్నారు భూభారతి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో సైతం పరిశీలించి వేగవంతంగా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, తహసీల్దార్ హేమలత, డిప్యూటీ తహసిల్దార్ కోటేశ్వర్,ఏవో కిషోర్ నాయక్, ఏఈఓ నితిన్ నాయక్, ఏసీఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, సీఈఓ రవీందర్, కార్యాలయ సిబ్బంది రాజు, గిరి, తదితరులు పాల్గొన్నారు....

# నిర్ణీత గడువులోని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శనివారం నగరంలో పర్యటించి కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఖానాపురంలోని నూతనంగా నిర్మిస్తున్న యు.పి.హెచ్.సి. భవన పనులు, బైపాస్ రోడ్, ఖానాపురం ప్రధాన రహదారి లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) పనులు, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అథ్లెటిక్ కోర్టు, ఇండోర్ స్టేడియం పనులు, ఇల్లందు క్రాస్ రోడ్ లో ఫుట్ పాత్ పనులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం నగరం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలాగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా వసతుల పనులను నాణ్యతతో ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. స్టేడియాల ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

## సంస్థాన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 26(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండల పోలీస్ స్టేషన్‌ను రాచకొండ సిపి సుధీర్ బాబు ఆకస్మికంగా సందర్శించారు. సీపీ సుధీర్ బాబు పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను, మౌలిక వసతుల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే విషయాలను స్థానిక ఎస్సై జగన్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఎస్సైని కోరారు. వారి సమస్యలను పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని, అవసరమైన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు హామీ ఇచ్చారు.



# పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కిట్స్ అందజేసిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కిట్స్ పంపిణీ శ్రీమతి గున్నాల సునీత యాదవ్ కార్పొరేటర్ గారిచే పంపిణీ చేయనైనది. పారిశుద్య కార్మికులు పరమాత్ముని సేవకులు లాంటివారని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సేవా భావం కలిగిన వారు సమాజ ఆరోగ్య కార్యకర్తలని హైదరాబాద్ మహానగరంలో తీవ్ర వర్షాలు పడుతున్నా కానీ ప్రజలు తమ నివాసాలలో ఉన్నా కానీ పారిశుధ్య కార్మికులు మాత్రం వర్షంలో రోడ్ల పైన నీటి వరద కాలువలలో అత్యవసర పరిస్థితులలో నాళాలలోని చెత్తచెదారాలు తొలగించుట నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను నీరు పోయేటట్లు చేయుట తదితర కార్యక్రమాలు చేపడుతున్నారని అటువంటి వారి సేవలను ప్రజలు గుర్తించి ఇంకా వారి నీ ఇబ్బందులు పెట్టకుండా ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తమ ఇంటిలోని చెత్తను జాగ్రత్తగా స్వచ్ఛ్ ఆటో టిప్పర్ కు మాత్రమే అందించాలని నాలా లలో బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కిట్స్ ఇవ్వటం చాలా సంతోషంగా ఉన్నదని వారి ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం అని తెలిపారు. ఇచ్చినటువంటి ఆరోగ్య పరిరక్షణ కిట్స్ ఉపయోగించు కోవాలని వర్షా కాలంలో తప్పనిసరిగా విధులకు వచ్చేటప్పుడు రెయిన్ కోర్టు, గ్లౌజు వాడాలని తెలిపినారు. కార్మికులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ప్రజలకు పారిశుద్య సమస్యలు ఎదురైతే ఉపేక్షించేది లేదని జిహెచ్ఎంసి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పిస్తుందని అందుకు మీ వంతుగా డివిజన్ ని పారిశుద్యంలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దాలని కోరినారు. కార్యక్రమంలో చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్ అజయ్, యాదగిరి, కిష్టమ్మ భారతి, అంజమ్మ, మనీషా, ఊర్మిళ,భాస్కర్ రావు, సంగీత ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాలలో మాక్ ఎన్నికలు

**ఎన్నికల్లో ఆరుగురు విద్యార్థులు పోటీ**

**147 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విద్యార్థిసుల్తాన్ అహ్మద్**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 26:** నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో పాఠశాల విద్యార్థి నాయకులు సహాయ నాయకులకు మాక్ పద్ధతిలో అట్టహాసంగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. పాఠశాలలో ఈ మాక్ ఎన్నికలు నిజమైన ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఎన్నికల సిబ్బంది పాత్రను నిర్వహించటం విశేషం. పాఠశాల విద్యార్థి నాయకుడి బరిలో ఆరుగురు విద్యార్థులు పోటీ పడగా అందులో 10వ తరగతి విద్యార్థి సుల్తాన్ అహ్మద్ 147 ఓట్లు మెజారిటీతో పాఠశాల విద్యార్థి నాయకుడిగా గెలుపొందాడు. మరో విద్యార్థి జ్ఞానేశ్వర్ 107 ఓట్లతో సహాయ విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యాడు. మెదక్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్ నర్సాపూర్ మైనారిటీ పాఠశాల1 ప్రిన్సిపల్ నసీమా షేక్ తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మాక్ ఎన్నికలను సోషల్ ఉపాధ్యాయురాలు కె.రజని అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి



జెమ్లా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాల వసతులతో పాటు అద్భుతమైన విద్యను మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రజాస్వామ్య విలువలను నేర్పే విధంగా విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించేలా చేయాలని సూచించారు. ఈ మాక్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరకు కుమ్మరులు ఐక్యంగా తరలి రావాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 27వ తారికున కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే కుమ్మర్ల శ్రావణ మాసం తోలి బోనాల జాతర కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం, పెద్దకాపర్తి, అరేగూడెం, చిన్నకపర్తి, ఉరుమడ్ల గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనాల జాతర కో కన్వీనర్ తడూరి చంద్రం, తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి సతీష్, అరెగూడెం మాజీ సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, చిట్యాల మండల యువజన అధ్యక్షుడు పాకాల దినేష్, పెద్ద కాపర్తి, నీలకంఠం కృష్ణయ్య, నిలకంఠం లింగస్వామి, ఆరెగూడెం, ఆరూరి మత్స్యగిరి, శ్రీను, ఆరూరి నరసింహ, శంకరయ్య, చంద్రయ్య, లింగయ్య, నరేందర్, ఉరుమడ్ల, పాకాల సత్యనారాయణ, పాకాల అయిలయ్య, పాకాల మల్లేష్, పాకాల యాదయ్య, పాకాల శంకరయ్య, పాకాల వినోద్, పాకాల మధు, పాకాల రాకేష్, పాకాల విష్ణతేజ, చిన్న కాపర్తి, పాకాల కిరణ్, సోమయ్య, యాదయ్య, నవీన్, లచ్చయ్య, లక్ష్మమ్మ, అండాలు, నాగరాజు, చంద్రయ్య, మధు కుమార్, నవీన్ కుమార్, జగన్, తదితరులు పాల్గొన్నారు.






# మేరా భారత్ మహాన్ భారత్ జవాన్ కు సలాం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** అందరూ జీతం కోసం పని చేస్తే ఒక మిలిటరీ జవాన్ మాత్రమే దేశం కోసం పనిచేస్తూ ప్రాణాలర్పిస్తాడు.... నేడు కార్గిల్ విజయ్ దివాస్ విజయోత్సవ కార్యక్రమాన్ని దేశమంతటా దేశభక్తులందరూ జరుపుకుంటున్నారు. అందులోని భాగంగా శనివారం నాడు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ కార్యాలయంలో భరత జవాన్ చిత్రపటానికి పూల మాల వేసి కార్గిల్ విజయ్ దివాస్ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు మనమందరం క్షేమంగా ఉన్నామంటే దానికి కారణం భారత సరిహద్దుల్లో రాత్రి పగలు నిద్రాహారాలు మాని మనకు రక్షణ కల్పిస్తున్న భారత జవాన్ల త్యాగమని ఆయన కొనియాడారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మన భారతదేశ గౌరవాన్ని కాపాడే విధంగా మిల్ట్రీ జవాన్లకు సంబంధించిన ప్రతి విషయంలోనూ మానవతా దృక్పథంతో సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ తల్లి నిన్ను కన్నదో ఆ తల్లిని కన్న భూమి గొప్పది రా అని భావించిన ప్రతి భారత జవాన్ కు భారత ప్రజలు కృతజ్ఞతతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేనేంద్ర మేంబర్ అండ్ మాజీ వార్డ్ మెంబర్ ఎం నాగమణి, టీచర్ కృష్ణ సార్, విద్యార్థి పవన్ కళ్యాణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కు పూలమాలలు వేసి జోహార్లు అర్పించిన

**సిపిఎం నాయకులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ శివనేనిగూడెం గ్రామ సిపిఎం పార్టీ సభ్యులు,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు కా, రుద్రవరం మహేష్ (48) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం నాడు మహేష్ మృతి చెందినట్లు తెలిసి, శివనేనిగూడెం లోని ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ మరణం సిపిఎం పార్టీకే కాకుండా భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటని అన్నారు.మహేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.మహేష్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు గుండాల యాదయ్య,చౌపురి లింగయ్య, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకరయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 సంవత్సరాల మోడీ పాలన సందర్భంగా పూర్తయిన సందర్భంగా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యొక్క ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల హైస్కూల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి మరియు నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ మాట్లాడుతూ మోడీ యొక్క 11 సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసినట్టు అదేవిధంగా వ్యవసాయ రంగానికి వైద్య రంగానికి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పేదవారికి పక్కా గృహ నిర్మాణం చేపట్టే విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టినటువంటి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ చిట్యాల మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్, , బిజెపి జిల్లా కౌన్సిల్ మె%శీ%బర్ కూరెల్ల శ్రీను, బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను బీజేపీ సీనియర్ నాయకులు పల్లె వెంకన్న గౌడ్, జయ్యారపు రామకృష్ణ,గంజి గోవర్ధన్ బీజేపీ చిట్యాల నాయకులు కన్నెబోయిన మురళి, కంభంపాటి సతీష్,పాలకూరి వెంకటేష్ ,తీగల శివ, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- రాయిలాపూర్ చెరువును సందర్శన
- జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం నివేదికలను తయారు చేయాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎ.శరత్







**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 26:** భారీ వర్షాలు వరదలు పట్ల ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి శరత్ అధికారులు ఆదేశించారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులతో వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉంచడం సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ ప్రతికూల ప్రభావంతో అధిక శాతం వర్షాలు కురుస్తున్నాయని జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి కాజు వేలు బ్రిడ్జెస్, పొంగి ప్రవహిస్తాయని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పురాతన ఇండ్లు, పడిపోయే ప్రమాదం ఉందని, అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందే గుర్తించి వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాల ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంత ఇండ్లను గుర్తించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం ఏమైనా జరిగితే ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలని, జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఎలాంటి కొరత లేదన్నారు.జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా కొని పెట్టుకోకుండా అవసరాన్ని బట్టి తీసుకునే విధంగా చూడాలన్నారు. దీనివలన యూరియా కొరత అనేది ఏర్పడదని వివరించారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారులు చెరువులను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని లక్ష్యాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేయాలన్నారు.ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన దీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే పోలీస్, రెవిన్యూ,వ్యవసాయ, సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తుల వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు పలు సూచన చేశారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ప్రత్యేక అధికారి శరత్ నర్సాపూర్ రాయలాపూర్ చెరువును పరిశీలించి వరద ఉధృతి పై ఆరా తీశారు. శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**బాలానగర్, జులై 26 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. ఇంకా 48 గంటలు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినట్లు అయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా వరదలు సంభవించినప్పుడు ప్రజలకు సహాయ, సహకారాలు అందించడానికి బాలానగర్ పోలీస్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంట్ పోల్స్, మాన్ హొల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. పౌరులు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం బాలానగర్ పిఎస్ నంబర్: 8712663209 కు కాల్ చేయవచ్చని, వెంటనే పోలీస్ యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని సీఐ నర్సింహా రాజు అన్నారు. అంతేకాక సెక్టార్ %×% ఎస్ఐ వినోద్ - 8712554136, సెక్టార్ 2 హాజీ మియా - 8712663384, సెక్టార్ 3%డ%4 సరితా పటేల్ రెడ్డి - 8712663201, హైడ్రా కంట్రోల్ రూమ్ 040-29555500, 8712663209, 9000113667 ఐసీసీసీ కంట్రోల్ రూమ్ 8712674000 నెంబర్ లకు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం సంప్రదించవచ్చని, బాలానగర్ పిఎస్ నందు ఏర్పాటు చేసిన నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సింహా రాజు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# దివంగత నేత మాగంటి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జులై 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని శేషాద్రి నగర్ లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జరిగే ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ బి ఆర్ ఎస్ పార్టీ తెరఫున ఇచ్చే విధంగా కృషి చేయాలని, అలాగే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సారధ్యంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి చేసిందేమీ లేదని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీన్ని ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు, కార్యకర్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.





## శిక్షణ తరగతులకు హాజరైన జిల్లా జాగృతి అధ్యక్షుడు గణేష్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: హైదరాబాద్ కొంపల్లి శ్రీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ జాగృతి 'ది లీడర్' అనే పేరుతో నిర్వహించిన శిక్షణ తరగతులకు తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ తో పాటు జాగృతి సభ్యులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ వివిధ ఎన్నికల్లో గెలిచిన నాయకుడి నాయకత్వాన్నీ బలపరుస్తూ, నాయకుడి ఉండాల్సిన లక్షణాల గురించి ఎలా మెలగాలి ప్రజలకు ఏ రకంగా సేవలు చేయాలి.. స్థానిక అభివృద్ధి, సంక్షేమం గురించి అవగాహన కల్పించడం జరిగిందని గణేష్ తెలిపారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చిలుక మంజుల, సుశీల, ముబీన్, నరసింహ, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బి జె పి పార్టీ నాయకుల మధ్య మాటల యుద్ధం

- మీ బీజేపీకి బాధ్యత లేదా..?
- కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ కోవ్వూరి పురుషోత్తం రెడ్డి
- 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఉమ్మడి కొందుర్గు మండలం కు చేసింది ఏమిటీ ?

క్రైమ్ మిర్రర్ కొందుర్గు:- వెంకీర్యాల వాగులో డి సి ఎం బోల్తా పడటం తో కొందుర్గు మండల కాంగ్రెస్ బీజేపీ నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలయింది బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మి కాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పైన విరుచుక పడటం తో అదే రీతిలో బీజేపీ పార్టీ పై కౌంటర్ ఎటాక్ చేసారు మండల నాయకుడు కోవూరు పురుషోత్తం రెడ్డి. 12 సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కనీసం బ్రిడ్జి తెచ్చుకోలేని దుస్థితి మీది.. తట్టెడు మన్ను పోయలేని మీరు కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే అర్హత బీజేపీ నాయకులకు లేదనీ పార్లమెంటరీ కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ కోవ్వూరి పురుషోత్తం రెడ్డి బిజెపిపై విమర్శల అస్త్రం సంధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలక్షన్ ముందు ఓట్ల కోసం వెంకీర్యాల బ్రిడ్జికుల్పి బడ్జెట్ లేని ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పుడు బీజేపీ నాయకులు ఏం చేశారు? కానీ మా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పాత కాంట్రాక్టర్ నుంచి కాంట్రాక్టు రద్దు చేసి కొత్త వారికి పనులు అప్పగించారు, కానీ వర్షం కారణంగా ఆటంకం ఏర్పడింది అలాగే హామ్ (హెచ్ ఏ ఎం పథకం) లో భాగంగా లేకుల్పల్లి లాలాపేట బ్రిడ్జ్ ల నిర్మాణానికి నిధులు మంజూరు కు ఎమ్మెల్యే శంకర్ చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి అనుమతికీ చర్యలు తీసుకోవడం జరిగిందనీ అతి త్వరలో పనులు ప్రారంభం అవుతాయని

### ఈ అభివృద్ధి కనిపించడం లేదా

కొందుర్గు కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ శంకుస్థాపన,స్పోర్ట్స్ మినీ స్టేడియం,షాద్ నగర్ టు పరిగి వయా కొందుర్గు నాలుగు లైన్ల రోడ్ పనులకు శ్రీకారం చుట్టారు. అనుమతుల కోసం చర్యలు చేపట్టడంజరుగుతుంది ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొందుర్గు మండల అభివృద్ధికి ఎమ్మెల్యే



ఆధ్వర్యంలో ఎనలేని కృషి చేస్తున్నామని కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ కోవ్వూరి పురుషోత్తం రెడ్డి తెలిపారు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు కళ్ళు లేని కబోదులు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలు సన్న బియ్యం,రైతులకు సంవత్సర కాలంలో 21000 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేసి రైతులకు రుణ విముక్తి కల్పించారు,తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రైతు బరోసా వేయడం జరిగింది ,రైతు భీమా, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం, రైతులకు ఉచిత విద్యుత్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ తో పాటు సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కింద ఉచిత గా 10 లక్షల వరకు వైద్యం వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నాము అని పార్లమెంటరీ నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు...

# సోషల్ మీడియా సాగు రైతుకు శ్రేయస్కరమేనా!

**యూట్యూబ్, సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు,సమాచారం ఆధారంగా రైతు అవలంబిస్తున్న సాగు విధానాలు రైతుకు లాభాన్ని కలిగిస్తున్నాయా లేక నష్టాన్ని చేకూరుస్తున్నాయా అనేది నేడు రైతులకు ప్రశ్నార్థకంగా మారింది !**

అనంతపూర్, జూలై 26(క్రైమ్ మిర్రర్): ఇటీవల కాలంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న పెను మార్పులతో పాటు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ విస్తరణ వల్ల సోషల్ మీడియా గ్రామ గ్రామానికి చేరువైంది, రైతుకు కూడా ఇవి అందుబాటులోకి వచ్చాయి,యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి వేదికలపై లక్షలాది వ్యవసాయ సంబంధిత వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి. రైతులు తమ అనుభవాలు, ప్రయోగాలు, లాభనష్టాలను పంచుకుంటున్నారు. ఇది ఒక మంచి పరిణామం. కానీ ఇదే సోషల్ మీడియా కొన్నిసార్లు రైతులకు శాపంగా మారుతున్న అనుభవాలు కూడా వెల్లడి అవుతున్నాయి.

### లాభంగా మార్చే అంశాలు విస్తృత అవగాహన:

విభిన్న రాష్ట్రాల్లోని రైతుల విజయ గాథలు, పద్ధతులు తెలుసుకునే అవకాశం లభిస్తోంది. కొత్త సాగు విధానాలు, నీటి పొదుపు సాంకేతికత, మట్టికి అనువైన పంటలు వంటి అంశాలపై అవగాహన పెరుగుతోంది.

### ప్రత్యక్ష మార్కెటింగ్:

ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరవ చేయడం, యాంత్రీకరణ, స్మార్ట్ ఫార్మింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటివి తెలుసుకునే అవకాశం కలుగుతోంది.

### ఆత్మవిశ్వాస పెరుగుతుంది:

వీడియోల ద్వారా ఇతర రైతుల విజయాలు చూసినప్పుడు నూతన ప్రయోగాల పట్ల ఆసక్తి, ధైర్యం పెరుగుతోంది. తక్కువ పెట్టుబడిలో ఎక్కువ దిగుబడి సాధించిన విషయాలు కృషికి ప్రేరణగా మారుతున్నాయి.



### నష్టాన్ని చేకూర్చే అంశాలు వాస్తవాలు లేని వీడియోల మాయ:

"ఒక ఎకరంలో పంట వేసి ఐదు లక్షలు సంపాదించాం"
"ఈ మందు వాడితే మూడు రెట్లు దిగుబడి"
"ఈ కంపెనీ ఉత్పత్తి వాడితే ఎన్నో అద్భుతాలు జరుగుతాయి!"

ఇలాంటి టైటిళ్లు ఆకర్షణీయంగా ఉండి వైరల్ అవుతున్నాయి. అయితే వీటిలో చాలావరకు వాస్తవాలు ఉండవు . ఇవి ఎడిటెడ్ వీడియోలు, స్పాన్సర్డ్ ప్రమోషన్లు కావడం వల్ల రైతులు మోసపోతున్నారు.

### స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకపోవడం:

యూట్యూబ్‌లో ఏదైనా పద్ధతి చూసి అదే విధంగా చేపట్టే ప్రయత్నంలో %-% నేల రకం, వాతావరణం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్ వంటి కీలక అంశాలు, స్థానిక పరిస్థితులనురైతులు పక్కన పెట్టేస్తున్నారు. ఫలితంగా నష్టాల పాలు అవుతున్నారు.

### మోసపూరిత ప్రచారాల పెరుగుదల:

కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తుల ప్రచారానికోసం 'ఇన్‌ఫ్లుయెన్సర్ల'ను ఉపయోగిస్తున్నాయి. వాటిని వాస్తవంగా భావించి రైతులు నమ్ముతున్న పరిస్థితి అది రైతు ఆర్థిక స్థితిని దెబ్బతీస్తోంది.

### నిజ నిర్ధారణ అవసరం

- సోషల్ మీడియాలో చూసిన దాన్ని వెంటనే అమలు చేయకూడదు.
- ప్రాంతీయ వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహా తీసుకోవాలి.
- చిన్న స్థాయిలో మొదట ప్రయోగించాలి. ఫలితాలు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే పెద్ద స్థాయిలో సాగు చేయాలి.
- ఉత్పత్తులకు లైసెన్స్ ఉందా? ప్రభుత్వ అనుమతి ఉందా? ఇతర రైతుల అభిప్రాయాలేంటి? అన్నవి పరిశీలించాలి.

### సమతుల్యతే విజయానికి మార్గం

సోషల్ మీడియా వ్యవసాయ రంగానికి శక్తివంతమైన మిత్రుడు , నిజమైన సమాచారం, సరైన మార్గదర్శనం అందితే ఇది రైతుల అభివృద్ధికి అద్భుత వేదికగా మారుతుంది. అయితే అవాస్తవాల వల్ల మాత్రం రైతుకు తీరని నష్టం జరిగే ప్రమాదం ఉంది.

రైతులు విజ్ఞతతో, పరిశీలనతో, నిష్పక్షపాత ఆలోచనతో సోషల్ మీడియా ఉపయోగిస్తే ఇది సాగులో కొత్త మార్గాలు, కొత్త అవకాశాలను చూపగలదు

### రైతులు తెలుసుకోవాల్సింది



సోషల్ మీడియాలో చూసినదానిని అంతా గుడ్డిగా నమ్మకా స్థానిక పరిస్థితులను నేల రకాన్ని, నీటి లభ్యతను,వాతావరణ పరిస్థితులను, మార్కెట్‌ను పరిగణలోకి తీసుకుని %-% స్థానిక పరిజ్ఞానం, శాస్త్రీయ సమాచారం ఆధారంగా ముందడుగు వేస్తే మాత్రమే రైతుకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది.

జి. అజయ్ కుమార్ - వ్యవసాయ

# ముఖ్యమంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి
- పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ సహించేది లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అసత్య, దుర్మార్గపు ఆరోపణలు కేవలం రాజకీయ కుట్టకను, బీఆర్ఎస్ యొక్క దిగజారుడు సంస్కృతిని బట్టబయలు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడనీ, ఆయన నిజాయితీ, పారదర్శకత, ప్రజాసేవా సంకల్పం తెలంగాణ ప్రజలందరికీ తెలుసనీ అన్నారు. ఇలాంటి నాయకుడిపై ఈ హీనమైన ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ దిగజారుడుతనాన్ని చాటి చెబుతోందన్నారు. పాడి కౌశిక్ రెడ్డి గతంలోనూ ఇలాంటి అర్థరహిత ఆరోపణలతో కెసిఆర్, కేటీఆర్ మెప్పుకోసం రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బతీయడం, ప్రజలను గందరగోళానికి గురిచేయడం, రాష్ట్రంలో అశాంతిని రెచ్చగొట్టడం చేస్తున్నారనీ విమర్శించారు. ఈ ఆరోపణలకు ఒక్క సాక్ష్యం ఒక్క ఆధారం లేదని, ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపునని, ప్రజల దృష్టిని మళ్లించే దుర్మార్గపు కుట్ర రాజకీయాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మీ దుష్ప్రచారాన్ని, మీకుటిల రాజకీయాలను గమనిస్తున్న ప్రజలందరూ తగిన బుద్ధి చెప్తారన్నారు. ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డ్స్ మరెన్నో ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేస్తున్నాయన్నారు. ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతుంటే సహించలేక, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి నీచమైన ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని చూస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా యువత, ఈ కుట్రలను ఎన్నటికీ సహించరనీ తెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. అసత్యాలతో ఈ హీనమైన ఆరోపణలు కొనసాగిస్తే, యూత్ కాంగ్రెస్ తరపున చట్టపరమైన చర్యలతో సహా అన్ని మార్గాల్లో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, గోసుల మల్లేష్, సందీప్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి

- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, జులై 26 (క్రైమ్ మిర్రర్) :** అత్యధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్షణమే చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సంబంధిత అధికారులకు సూచించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ హైటెన్షన్ లైన్, లేక్ వ్యూ కాలనీ మెయిన్ రోడ్ వద్ద జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)తో కలిసి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పై నీరును మోటార్ సాయంతో క్లియర్ చేస్తున్న పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ యాసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వకుండా చూసేందుకు చర్యలు ప్రారంభించిన సందర్భంగా త్వరితగతిన నీళ్ళను మళ్ళించి, ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని చెప్పడం జరిగింది అని, అలానే ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్ల, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హైదర్ నగర్ డివిజన్ లో రోడ్ల నిర్వహణ, గుంతల భర్తీ వంటి పనులను ప్రజలకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం సూపర్వైజర్






గురు, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్.

- ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ డిమాండ్..
- పాడి కౌశిక్ రెడ్డి పై నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఖబర్దార్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని నవాబు పేట్ ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శు క్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల పై నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ లో మండల ఎఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సీఎం పరువుకు భంగం కలిగించడంతో పాటు,పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన ఆరోపించారు.కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని అన్నారు..ఈ విషయంలో పోలీసులు తక్షణమే స్పందించి పాడి కౌశిక్ రెడ్డిపై న్యాయపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుంటే ఓర్వలేకనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వం పై సీఎం రేవంత్ రెడ్డి పై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ ఫిర్యాదుకు మద్దతుగా డైరెక్టర్స్ నర్సింహా రెడ్డి,వెంకటేషం,మల్లేశం,ధర్మయ్య,తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ మాతృ మూర్తికి నాయకుల నివాళులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి శాంతమ్మ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు శనివారం కలెక్టర్ స్వంత గ్రామం వరంగల్ జిల్లా సూరారం గ్రామానికి వెళ్లి శాంతమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల దేవాలయ కమిటీ చైర్మన్ రవిగౌడ్, పడకంటి వెంకటేష్, పులిజ్వల చంద్రకాంత్, ఎముక మహేష్, దున్న సురేష్, శ్రీశైలం, నవీన్ తదితరులు ఉన్నారు.



# రైతులు తప్పుదోవ పట్టేలా బిఆర్ఎస్ చేస్తున్న వదంతులు నమ్మవద్దు : కప్పాటి పాండురంగా రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రజా ప్రభుత్వం ప్రజలల్లో పెరుగుతున్న సానుకూలతను జీర్ణించుకోలేని ప్రతిపక్షంలోని కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని, రైతులు, ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని, యూరియా సరిపడా యూరియా అందిస్తుందని, కొరత లేకుండా ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం చూస్తుందని, కొందరు యూరియా లేదని, రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలలో నిలబడుతున్నారని ప్రచార మాధ్యమాలలో విష ప్రచారం చెయడం పట్ల మీడియా ద్వారా స్పందిస్తూ ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంతలా వ్యవహారిస్తూ, అటు ప్రజలను, ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని ఎప్పటి కప్పుడూ మాట్లాడుతున్నారని, ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని, రైతులకు తగినంత యూరియా ఉందని రైతులు పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగా రెడ్డి అన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోండి...

**పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు..**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్) :** రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు సంబంధించి కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హీరోయిన్ల ఫోన్లను టాపింగ్ చేయిస్తున్నారని, అదేవిధంగా తన భార్య ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవమానకర రీతిలో వ్యవహరించడం పట్ల శ్రీధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. శాంతికి భంగం కలిగించేలా వ్యవహరించిన అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో ఆయన తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిసా కరుణాకర్ రెడ్డి, అనసూయమ్మ, నాగేష్, శ్రీకాంత్ రెడ్డి, హరీష్ రెడ్డి ఉన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ నెంబర్

## మా పార్టీ నాయకుల నెంబర్లు సైతం ట్యాపింగ్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం



**కూకట్ పల్లి, జులై 26 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పెద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్ లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతో%శీ%దన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్, 25 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఒరేయ్ అన్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు. రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్ధిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు. కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం, అధికారులను బెదిరించడం, ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను, చెరువులు, కుంటలు ఆక్రమించి నాయకులు, కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో బిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వడం ఉన్నట్లు ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి ఆయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90% పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్ పల్లి లో పీజీ కాలేజీ ఏర్పాటుకు, హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ఎస్సీ వర్గీకరణకు, బీసీలకు 42% రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమావేశంలో ఏ, బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్ మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దమౌని యాదయ్య గురువారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం స్థానిక నాయకులతో కలిసి యాదయ్య కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం యాదయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలీజ్ ఆర్ధిక సాయం అందించగా, చలంపల్లి గ్రామ యువ నాయకుడు శివ యాదవ్ 4500 రూపాయల ఆర్ధిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్, కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, చల్లంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, నాయకులు శివ యాదవ్, శ్రీశైలం యాదవ్, సాయిలు, ప్రభాకర్, రామకృష్ణ, నవీన్, శ్రీశైలం, కాళిదాసు, శివ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వట్టిపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు.

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- మండలంలోని రాజపేట తండా పంచాయతీ నందు మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల మతాల భేధాలు లేకుండా, గ్రామంలో మొహరం వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలో పీరీలతో తిరుగుతూ, భక్తులను ఆశీర్వదిస్తూ సూచనలు చెప్పారు ముస్లిం సోదరులు. హిందూ ముస్లిం బాయ్ బాయ్ అనే విధానంతో అలావ్ చుట్టూ గంతులేస్తూ ఘనంగా పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, జహంగీర్, తొంటజానీ, బషీర్, జిలాని, ఖాజా, జాఫర్, జమాల్పురి రవి, సిరికొండ భిక్షం, బూరెల రఘు, గాధగోని జంగిలి, గౌని శ్రీకాంత్, రహీమ్, ఇంతియాజ్, సల్మాన్, అబ్బాస్, సద్దాం, హైమద్, జానీ, అనిల్, రాజశేఖర్, షఫీ, హాకిమ్ బాయ్, అజ్మత్, నజీర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన అంజి యాదవ్

కోదాడ, జులై 26 (క్రైమ్ మిర్రర్): కోదాడ: మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు సురేంద్రబాబు అమ్మ ఇటు వలె అనారోగ్య కారణంతో చనిపోయినది.ఆదివారం దశ దిన కర్మ ఉండటంతో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు, జిల్లా కార్యవర్గ సభ్యుల ఎరగని రాధాకృష్ణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి శెట్టి కిరణ్ కుమార్, మండల కోశాధికారి మండల ఉపాధ్యక్షులు భూమా శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శరి రెడ్డి, బూత్ అధ్యక్షులు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఓట్లు - ప్రజలకు పాట్లు

- కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కొందుర్గు మండలంపై పగబట్టాయి
- బ్రిడ్జిల నిర్మాణం చేపట్టకపోతే గ్రామస్తులతో కలిసి పోరాటాలకు సిద్ధం
- బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం



క్రైమ్ మిర్రర్ కొందుర్గు:- గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వెంకిర్యాల, గంగన్నగూడ, విశ్వనాథపురం, లాలాపేట, టేకులపల్లి వాగులు ఏకధాటిగా పారుతున్నదంతో వాగులు దాటేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. గతంలో బ్రిడ్జిల దగ్గర ధర్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచాక బ్రిడ్జిల నిర్మాణాన్ని విస్మరించడం "ఓడ మల్లన్న" సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొందుర్గు మండలం లీడ్ ఇచ్చినా, కాంగ్రెస్ పార్టీ కొందుర్గు ప్రజలకు పంగనామాలు పెడుతుందని అన్నారు. మూడేళ్ల క్రితం వెంకిర్యాల వాగును గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూల్చితే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొందుర్గు మండలంపై పగబట్టాయని, ప్రజా సమస్యలు పట్టని రెండు పార్టీలను ప్రజలు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పాతిపెట్టాలని సూచించారు. మండలంలోని బ్రిడ్జీల నిర్మాణం చేపట్టకపోతే గ్రామస్తులతో కలిసి పోరాడతామని, బ్రిడ్జీల నిర్మాణం చేపట్టే వరకు కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని కి వినతిపత్రం అందించిన బత్తుల సోమయ్య



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో మా తరఫున వాణి వినిపించాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు తెలంగాణ ఉద్యమకారులు జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య వినతిపత్రం అందించారు. తెలంగాణ ఉద్యమకారులకి అమరవీరుల కుటుంబాల భద్రత కోసం ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం 30 లక్షలు అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయలు పెన్షన్ వీటితోపాటు హెల్త్ కార్డు రవాణా సౌకర్యం కోసం రవాణా పాసులు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో విన్నవించారు. అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడైన కూనంనేని సాంబశివరావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేసిన వ్యక్తి కాబట్టి ఉద్యమకారుల బాధలు సాధకాలు తెలిసినని అసెంబ్లీలో మా తరఫున మా ఆవేదన వెలిబుచ్చాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు అంబాల రామారావు ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం తునికి పార్టీ చారి కుర్రి ముత్తయ్య కూరపాటి కృష్ణమూర్తి కుక్క సత్యం వడిత్య రాజేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

# మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

- సీపీఐ ఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం




ఖమ్మం(క్రైమ్ మిర్రర్): మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్పున్నారన్నారు. దేశాన్ని విచ్చిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్త కులగణనను వ్యతిరేకిస్తుంది. కానీ కులగణనకు, రిజర్వేషన్లకు అనుకూలంగా రాష్ట్రంలో బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. బిజెపి మంత్రులు ద్వంద్వ వైఖరితో మాట్లాడు తున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ, అదానీ లకు తాకట్టు పెడుతున్నారు అని విమర్శించారు .ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, బండా రమేష్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు,ఖమ్మం 1,2,3 %శీఅ% మండల కార్యదర్శిలు బోడ పట్ల సుదర్శన్, భూక్య శ్రీనివాస్, నాగుల మీరా, బత్తిని ఉపేందర్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ , పత్తిపకా నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.